

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం 27 జూలై 2025 8 పేజీలు







## స్థానిక సంస్థల ఎన్నికల ముంచుకొచ్చిన వేళ..

# రిజర్వేషన్లపై ఆశావహుల్లో ఉత్కంఠ

- గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి నేతల వరకు టెన్షన్

- రిజర్వేషన్ మార్పులతో గందరగోళం




2లో

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో సర్పంచ్, వార్డు సభ్యులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలకు పోటీ చేయాలనుకునే ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది. ఓవైపు కోర్టు తీర్పుతో మూడు నెలలలోగా గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాల్సిన నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లు చేపట్టగా, మరోవైపు రిజర్వేషన్ల ఖరారుపై స్పష్టత లేకపోవడం వల్ల అభ్యర్థుల్లో ఉక్కిరిబిక్కిరి వాతావరణం నెలకొంది.

# కల్తీ కల్లుపై కఠిన చర్యలు ఎక్కడ....???

- జిల్లాలో జోరుగా కృత్రిమ కల్లు తయారీ.
- ఫిర్యాదులు అందిన స్పందించని అబ్కారి శాఖ.
- తుతూ మంత్రంగా దాడులు

సూర్య మోపాల్

నిజామాబాద్ జిల్లాలో జోరుగా కృత్రిమ కల్లు తయారవుతున్న పట్టించుకోవడం లేదన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. తుతూ మంత్రంగా దాడులు చేస్తూ చేతులు దులుపుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా ఈత వనాల సంఖ్య కంటే కల్లు ఎక్కువగా విక్రాయిస్తున్నారంటే ఏ స్థాయిలో కృత్రిమ కల్లు తయారు అవుతుందో అర్థము చేసుకోవచ్చు, ఫిర్యాదులు అందిన ఎక్సైజ్ శాఖ స్పందించకపోవడం పై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి కృత్రిమ కల్లు తయారీ దారులు ఎక్సైజ్ శాఖ లోని కొందరికి భారీగా ముడుపులు అందిస్తున్నారన్న అపవాదును ముటకటు



కుంటున్నారు. మామూళ్ళ మత్తులో జోగుతున్న ఎక్సైజ్ శాఖ లోని కొందరు అధికారులు నామ మాత్రంగా దాడులు నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారు. కల్లు బట్టి లోని సాంపిల్స్ ను ర్యాండమ్ గా సేకరిస్తే కల్తీ కల్లు దందా వెలుగు లోకి వస్తుందన్న వాదనలు వినిపిస్తున్నాయి.కానీ ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం (మిగతా 2లో)

## భారీ వర్షాల నేపథ్యంలో

# అప్రమత్తంగా ఉండాలి

- ప్రాణ నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాలి
- ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు
- కలెక్టర్‌తో కలిసి అధికారులతో సమీక్ష

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అంతటా అప్రమత్తంగా ఉండాలని నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి, సీనియర్ ఐఏఎస్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శనివారం ఆయన కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డితో కలిసి భారీ వర్షాలు, సీజనల్ వ్యాధులు, యూరియా ఎరువుల నిల్వలు తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. భారీ వర్షాల వల్ల ఎక్కడ కూడా ప్రాణనష్టం సంభవించకుండా, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ప్రత్యేక అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు (మిగతా 2లో)



### స్థానిక సంస్థల ఎన్నికల ముంచుకొచ్చిన వేళ...

# రిజర్వేషన్లపై ఆశావహుల్లో ఉత్కంఠ

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

**- గత ఎన్నికల తాలూకు రిజర్వేషన్ల మార్పులే సమస్యకు మూలం**

2019లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పంచాయతీలకు పాలకవర్గాలు ఏర్పడ్డాయి. వీరి పదవీకాలం 2024 ఫిబ్రవరిలో ముగియగా, అప్పటి నుంచి ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. అప్పట్లో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పంచాయతీరాజ్ చట్టం-2018 ప్రకారం రిజర్వేషన్లు పదేళ్ల పాటు కొనసాగాలని నిబంధన ఉంది. కానీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం చట్టాన్ని సవరించడంతో, కొత్తగా రిజర్వేషన్ల కేటాయింపు అనివార్యమైంది.ఇక, రిజర్వేషన్ల కేటాయింపునకు జనాభా గణాంకాలు, బీసీ కమిషన్ నివేదిక, గెజిట్ ప్రకటన వంటి అంశాలన్నీ అవసరం కావడంతో ప్రక్రియ ఆలస్యం కావడం సహజం. అయితే కోర్టు తీర్పు నేపథ్యంలో ఈ నెలలోనే రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తయ్యే అవకాశాలున్నాయి.

**- ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల బరిలోకి రాజకీయ పార్టీలు**

గ్రామపంచాయతీలతో పాటు, 2019లో జరిగిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలతో ఏర్పడిన పాలకవర్గాల పదవీకాలం కూడా ముగిసింది. ఈ క్రమంలో ఎంపీటీసీ స్థాయిలో పునర్విభజన జరిగింది. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీలు ముఖ్యంగా కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ ఇప్పటికే వారి బలం ఉన్న ప్రాంతాల్లో అభ్యర్థుల ఎంపికపై సన్నద్ధమవుతున్నాయి. ఆశావహులు తమ తమ వార్డుల్లో, సర్పంచ్ అభ్యర్థిత్వం కోసం సన్నాహాలు చేస్తుండగా"ఏ వార్డు ఏ కేటగిరీలో రిజర్వ్ అవుతుందో?" అన్న ప్రశ్నతో గందరగోళంలో ఉన్నారు.

**- రాజకీయంగా శక్తి ప్రదర్శనకు ఇదే అవకాశం**

గ్రామ స్థాయిలో పట్టు పెంచుకోవాలనుకునే నేతలు ఇప్పటికే ప్రచారం ప్రారంభించగా, రిజర్వేషన్ అంశం తేలకపోవడంతో తాత్కాలికంగా వెనక్కి తగ్గుతున్నారు. వారి ఆందోళన ఎంచుకున్న వార్డు రిజర్వ్ అయిపోతే? సర్పంచ్ స్థానం మహిళలకు, ఎస్సీ/బీసీకి వెళ్లిపోయితే? అన్నదే ప్రధానంగా ఉంది.కొత్తవారికి అవకాశాలొస్తాయా? లేక రాజకీయంగా పట్టున్నవారే తిరిగి బరిలోకి వస్తారా? అన్న చర్చ కూడా సాగుతోంది. అయితే, కొత్తగా ఎదుగుతున్న యువత మున్సిపాలిటీ స్థాయిలో కనబడే చురుకైన అభ్యర్థులు ఈసారి గ్రామస్థాయిలో పోటీకి రంగం సిద్ధం చేసుకుంటున్నారు.

**- పార్టీల చర్చలు వేగవంతం**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ అధికారంలో ఉండటంతో, స్థానిక నాయకత్వానికి అధిష్టానం దృష్టి పెట్టింది. గతంలో నామినేటెడ్ పదవులు రాని కార్యకర్తలు ఈసారి స్థానిక సంస్థల ద్వారా తమ పరిధిని పెంచుకోవాలని భావిస్తున్నారు. ఇక బీఆర్ఎ‌సt గ్రామస్థాయిలో బలం ఉన్న ప్రాంతాల్లో మళ్లీ పునరుద్ధరణకు కసరత్తు చేస్తోంది. బీజేపీ కూడా ఈసారి సర్పంచ్ స్థాయిలో గెలుపు అవకాశాలపై దృష్టి పెడుతోంది.

**ఆశలు..ఆందోళనలు...ఆత్మవిశ్వాసం**

తొలుత రిజర్వేషన్ల ఖరారుతోనే సమీకరణాలన్నీ మారబోతున్నాయి. పార్టీలు, అభ్యర్థులు అన్నీ ఇదే దిశగా ముందుకు సాగుతున్నాయి. స్థానిక ఎన్నికలు వచ్చే 2-3 నెలల్లో జరిగే అవకాశం ఉన్నందున, రిజర్వేషన్లు ఖరారైన వెంటనే రాజకీయ దుమారం రాజుకునే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.

# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజి తరువాయి)

సూచించారు. ముఖ్యంగా జిల్లాలో శ్రీరాంసాగర్ బ్యాక్ వాటర్ ఏరియాలలో ప్రమాదాలు జరిగేందుకు ఎక్కువ ఆస్కారం ఉన్నందున, ఆ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. ఎస్సారెస్పీ పరీవాహక ప్రాంతంతో పాటు కాలువలు, చెరువులు, ఇతర జలాశయాల లో చేపలు పట్టడానికి ఎవరూ వెళ్లకుండా చూడాలన్నారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా తక్షణమే స్పందించేలా ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సహా, ఆయా శాఖలు సన్నద్ధమై ఉండాలని, క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు. వరద జలాలు ప్రవహించే ప్రాంతాల మీదుగా ప్రజలు రాకపోకలు సాగించకుండా నిషేధం విధించాలన్నారు. అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించారు. ఇదివరకు జిల్లాలో పలు ప్రాంతాల్లో కొందరు జలదిగ్బంధంలో చిక్కుకున్న సంఘటనలు నెలకొన్నాయని గుర్తు చేస్తూ, అలాంటి ప్రదేశాలకు ప్రస్తుత పరిస్థితుల్లో ఎవరూ వెళ్లకుండా కట్టడి చేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు ఏర్పడితే, అవసరమైన పక్షంలో రాష్ట్రం నుండి సహాయక బృందాలు పంపించేలా చూస్తామని, స్థానిక పరిస్థితుల గురించి జిల్లా యంత్రాంగం ద్వారా ఎప్పటికప్పుడు తెలియజేయాలని అధికారులకు సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ, భారీ వర్షాల వల్ల వరద పరిస్థితి నెలకొంటే సమర్థవంతంగా ఎదుర్కోవాలని హితవు పలికారు. లోతట్టు ప్రాంతాలు, కల్వర్టులు, చెరువుల వద్ద ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. పురాతన, శిథిలావస్థకు చేరిన ఇళ్లలో ఉంటున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. వర్షపు నీరు పెద్ద ఎత్తున నిలిచే కంటేశ్వర్ రైల్వే కమాన్, ముబారక్ నగర్ వంటి ప్రాంతాల పరిస్థితిని నిశితంగా పర్యవేక్షించాలని అన్నారు. ఎక్కడ కూడా చెరువులు, కాలువలకు గండ్లు పడకుండా పరిస్థితులను పర్యవేక్షించాలని అన్నారు. కాగా, ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగానే కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఔషధ నిల్వలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. ఎక్కడ కూడా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, విషజ్వరాలు, అతిసారం వంటివి ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. వానాకాలం సీజన్ పంటల సాగుకు అవసరమైన ఎరువులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నాయని, అన్ని ప్రాంతాల రైతులకు ఎరువులు సరఫరా అయ్యేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సూచించారు.కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్ తో పాటు అగ్నిమాపక శాఖ, పోలీస్, మున్సిపల్ తదితర కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో వర్షాల వల్ల ఎక్కడైనా ఇబ్బందులు ఏర్పడితే ప్రజలు కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్: 08462-220183 కు ఫోన్ చేసి సమాచారం అందించవచ్చని సూచించారు. భారీ వర్షాల పరిస్థితి గురించి వాతావరణ శాఖ అందిస్తున్న సూచనలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తూ అప్రమత్తం చేస్తున్నామని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితి ఏర్పడితే స్థానికులను తరలించేలా పునరావాస కేంద్రాలనుకూడా గుర్తించి తగిన ఏర్పాట్లు చేశామని తెలిపారు. ప్రాజెక్టులు, రిజర్వాయర్ లు, చెరువులలో వచ్చి చేరుతున్న వరద జలాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేస్తున్నామని అన్నారు. కూలిపోయే స్థితిలో ఉన్న నిజామాబాద్ నగరంలోని 167 ఇళ్ల యజమానులకు ఖాళీ చేయాలని నోటీసులు అందించామని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టేలా ప్రత్యేక బృందాలను నియమించామని తెలిపారు. జిల్లాలో పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందన్నారు. విష జ్వరాలు ప్రబలిన కాల్పోల్ తండాలో వెంటనే వైద్య శిబిరం నెలకొల్పి, పరిస్థితి అదుపు తప్పకుండా జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. జిల్లాలో ఎక్కడ కూడా యూరియా కొరత లేదని, రైతుల్లో భరోసా కల్పించేలా అన్ని విక్రయ కేంద్రాల్లో స్టాక్ వివరాలతో కూడిన బోర్డు ప్రదర్శించేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మంజీరకు జలకళ.....

సూర్య బోధన్ రూరల్



వర్షాకాలం ప్రారంభమై నెల రోజులు దాటిపోయినప్పటికీ అడపాదడపా మాత్రమే వర్షాలు కురిసాయి. గత మూడు నాలుగు రోజులుగా ఏకధా టిగా కురుస్తున్న వర్షాలకు సాలూరు మండలం లోని మంజీరా నదికి జలకళ వచ్చి చేరుతుంది. మంజీరా తో పాటుబోధన్, సాలురా మండలంలోని ఖాజాపూర్ వాగు, పసుపు వాగు లలో కూడా జలకళ సంతరించుకుంది. ఈ వర్షాలకు ప్రజలు ఇళ్లకే పరిమితం అయ్యారు. నెల రోజులుగా ఆశించిన స్థాయిలో వర్షాలు లేకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటి పోతాయని అన్నదాతలు భయాందోళనకు గురయ్యారు. ఈ వర్షాలతో మళ్ళీ రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



## కల్తీ కల్లుపై కఠిన చర్యలు ఎక్కడ

(మొదటి పేజి తరువాయి)

అందుకు భిన్నంగా మామూలుగా షాంపిల్స్ ను సేకరించి ఫోరెన్స్ కు పంపిస్తున్నారన్న ప్రచారం జరుగుతుంది. పోలీస్ టాస్క్ ఫోర్స్ అధికారులు ఇటీవల విస్తృతంగా దాడులు నిర్వహించి పెద్ద ఎత్తున అల్ప్రజోలం క్లోరోపామ్ ను పట్టుకున్నప్పటికి ఎక్సైజ్ శాఖ నిర్లక్ష్యం తో యాదేచ్చంగా కల్తీ కల్లు దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా కోన సాగుతుంది.కల్తీ కల్లు వెనుక ముఖ్య నాయకుల అండదండలు ఉండడంతో అధికారులు చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలకు భలాన్ని చేకూరుస్తున్నాయి. నిజామాబాద్ జిల్లా కేంద్రానికి కూత వేటు దూరంలోనే కల్లు బట్టీలలో బహిరంగంగా కృత్రిమ కల్లు తయారు చేస్తున్న చర్యలు తీసుకోకపోవడంతో కల్తీ కల్లు వ్యాపారానికి అడ్డు అదుపు లేకుండా పోతుంది. ఇటీవల కూకట్ పల్లిలో కల్తీ కల్లు తాగి అనేక మంది బలైన విషయం తెల్సిందే. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా దాడులు చేసిన ఎక్సైజ్ శాఖ మమ అనిపించుచుకున్నారు. చిన్న వ్యాపారులపై కేసులు నమోదు చేసి చేతులుదులుపు కున్నారు. బడా వ్యాపారులపై మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం వారికి నాయకుల అండదండలు ఉండడమే ప్రధాన కారణమన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే అనేక మంది కల్తీ కల్లు చేవించి అనారోగ్యంతో ఆసుపత్రుల పాలు అవుతున్నారు. అధిక మోతాదు తో కూడిన కల్లును తాగి సహనం కోల్పోయి నేరాలకు సైతం పాలుపడుతున్నారు.ఇటీవల నిజామాబాద్ నగర శివారులోని పాంగ్ర కల్లు బట్టి వద్ద ఇద్దరు కల్లు ప్రియుల మధ్యన ఘర్షణలో ఒక్కరిని హత్య చేసిన విషయం తెలిసిందే. ఇలాంటి సంఘటనలు ఎన్నో జరుగుతున్న కల్తీ కల్లును నియాంత్రించడంలో మాత్రం అబ్కారి శాఖ పూర్తిగా విఫలమైందనన్న విమర్శలను మూట కట్టుకుంది. ఇకనైనా జిల్లా ఉన్నతాధికారులు. ప్రజా ప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించి కల్తీ కల్లు విక్రాయాలను నియాంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.

## కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో రక్తదాన శిబిరంను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్.

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి



జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో శనివారం రోజున ఉదయం 11 గంటలకు ఎస్సీ, ఎస్టీ, బీసీ ,మైనారిటీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో, ఇండి యన్ రెడ్ క్రాస్ సొసైటీ (IRCS) సహకారంతో రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించబడింది. ఈ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ఆశీష్ సఙ్వాన్ ప్రారంభిం చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "గత సంవత్సరం కామారెడ్డి జిల్లా రక్తదాన రంగంలో రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు పొందింది. ఈ ఏడాది కూడా పేద మరియు అవసరమైన వారికి అత్యవసర సమయంలో రక్తాన్ని అందించేందుకు శాఖల మధ్య సమన్వ యంతో మరింత బలోపేతంగా ఈ కార్యక్రమాలు జరగాలి," అని తెలి పారు.రక్తదాన శిబిరాన్ని పురస్కరించుకుని, గవర్నర్ అవార్డు పొందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ , మైనారిటీ శాఖల అధికారులను సన్మానించి, మమెం టోలు అందజేశారు.కలెక్టర్ ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ ఎం. రాజన్న ని ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి నెల రెండు లేదా మూడు రక్తదాన శిబిరాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని, సూచించారు.ఈ కార్య క్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ విక్టర్, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్, ఎస్సీ కార్పొరేషన్ అధికారి దయానంద్, గ్రౌండ్ వాటర్ శాఖ సతీష్ యాదవ్,బీసీ వెల్ఫేర్ అధికారి షకీల్, చక్రధర్, డీఎస్సీ ఓ. వెంకటేష్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (IRCS) జిల్లా చైర్మన్ ఎం. రాజన్న,కార్యదర్శి బి. రఘు కుమార్, కరస్పాండెంట్ డాక్టర్ పీ వి నరసింహం,డిసీఓ శ్రీలత పాల్గొన్నారు.

## మళ్లీ కనిపించిన చిరుత పులి..

సూర్య నవీపేట్



బినోల శివారు తన పొలంను అడవి పందులు పాడు చేస్తున్నాయని గురువారం రాత్రి చూడడానికి వెళ్లిన ఆయిటి మురళి కి వరి నాట్లు వేసిన పొలం గట్లపై చిరుత పులి కనిపించడంతో భయ భ్రాంతులకు గురై తిరిగి వచ్చాడు. శుక్రవారం అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో బీట్ ఆఫీసర్ సుధీర్ ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి సమాచారాన్ని సేకరించిన విషయం తెలిసిందే. తాజాగా శనివారం ఉదయం నందిగాం గ్రామ సమీపంలో పశువుల కాపరికి గుట్టపై చిరుత పులి కనిపించడంతో కొండపై ఉన్న చిరుత పులి దృశ్యాలను తన ఫోన్ లో చిత్రీకరించాడు.గుట్టలో పులి ఉన్న విషయం నిర్ధారణ కావడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అటవీ శాఖ అధికారులు వెంటనే చిరుతను బంధించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అటవీ శాఖ అధికారుల వివరణ కోరగా పిల్లలకు జన్మనిచ్చినట్లయితే ఆ చుట్టు పక్కలే చిరుత పులి ఉంటుందని వారం రోజుల తర్వాత వాటిని తీసుకొని వేరే చోటికి వెళ్ళిపోతుందని అప్పటివరకు చుట్టుపక్కల గ్రామస్తులు, పశువుల, గొర్రెల కాపరులు అటువైపు వెళ్ళకూడదని హెచ్చరించారు.

# కాల్వోల్ గ్రామంలో పర్యటించిన రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి

## - డెంగ్యూ జ్వరం సోకిన బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి

**సూర్య మోపాల్**

మోపాల్ మండలం కాల్వోల్ గ్రామంలో ప్రజలు డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్నరాని విషయం తెలుసుకున్న రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి శనివారం రోజు డెంగ్యూ జ్వరం సోకిన బాధితులను పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా కాల్వోల్ గ్రామంలో వాడ వాడ, ఇంటింటికి తిరుగుతూ డెంగ్యూ సోకిన బాధితులను పరామర్శిస్తూ, నేనున్నానంటూ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ వర్షాకాలం లో వచ్చే జలుబు, సాధారణ జ్వరం,మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రబలకుండా ఉండాలంటే ప్రతి రోజు రోజువారి దినచర్యలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత పాటించి, స్వీయ జాగ్రత్తలు తీసుకుంటే కాలానుగుణంగా వ్యాధులు నుండి తప్పించుకోవచ్చని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్



రేకులపల్లి భూపతి రెడ్డి అన్నారు. గ్రామాల్లో డ్రైనేజీ సౌకర్యాలు లేకపోవడంతో రోడ్ల పైన మురుకు నీరు నిలుస్తుందని, దీనివల్ల దోమలు వ్యాప్తి చెంది ప్రజలకు సీజన్ వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని అన్నారు. దోమలు రాకుండా ఇండ్లలోని మంచినీటి తొట్టెలలో మీరు నిల్వ ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఈగలు దోమలు ముసరకుండా ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. దోమ తెరలను తప్పనిసరిగా ఉపయోగించాలని, గ్రామంలో మురుకు నీరు నిల్వ ఉండకుండా లార్వా పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. తాగే నీటిని కాల్చి చల్లార్చిన తర్వాత తాగాలని, శుభ్రమైన ఆహారాన్ని తీసుకొని జాగ్రత్త పాటించాలని అన్నారు.కాల్వోల్ గ్రామంలో వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని, 24 గంటలు డాక్టర్లు, సిబ్బంది పని చేస్తున్నారని అన్నారు. ఎవరికైనా జ్వరం వస్తే వెంటనే డాక్టర్ల సలహా తీసుకోవాలని అన్నారు. డెంగ్యూ వ్యాధి బారినపడిన బాధితులకు కొన్ని జాగ్రత్తలు ఎమ్మెల్యే సూచించారు. ఈ పర్యటనలో డి ఎం హెచ్ ఓ రాజశ్రీ, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ రాథోడ్,మోపాల్ మండల ఎంపీడీవో, ఏఎంసీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, పిసిసి డెలికేట్ శేఖర్ గౌడ్, మోపాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయి రెడ్డి ,కాంగ్రెస్ నాయకులు యాదగిరి, ప్రతాప్ నాయక్, బార్మాల్ నాయక్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ రేషన్ కార్డ్‌లు

## - సీనియర్ కాంగ్రెస్ నాయకులు మల్లప్ప పటేల్

**సూర్య పెద్ద కొడప్గల్**



అర్హులందరికీ రేషన్ కార్డ్ లు ఇవ్వడం జరుగుతుందని సీనియర్ కాంగ్రెస్ నాయకులు మల్లప్ప పటేల్ అన్నారు.ఆయన శనివారం కామారెడ్డి జిల్లా పెద్ద కొడప్ గల్ మండలం కాటేపల్లి తండాలో జీపి కార్యదర్శి ఇమ్రాన్ ఖాన్ తో కలిసి నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు.కాటేపల్లి తండాలో 34 కొత్త రేషన్ కార్డులు వచ్చాయని తెలిపారు. 36 పాత రేషన్ కార్డ్ లలో అదనంగా కుటుంబ సభ్యుల పేర్లను చేర్చడం జరిగిందని తెలిపారు.అర్హత ఉండి రేషన్ కార్డ్ రానివారు,రేషన్ కార్డ్ ఉండి కుటుంబ సభ్యుల పేర్లు అందులో లేనివారు చింతించ వలసిన పనిలేదని అన్నారు. అలాంటి వారు మీ సేవకు వెళ్ళి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని ఆయన తెలిపారు.బి ఆర్ ఎస్ ప్రభు త్వం హాయంలో గత పది సంవత్సరాల కాలంలో ఒక్క నూతన రేషన్ కార్డ్ రాలేదని ఆయన విమర్శించారు.కనీసం ఉన్న రేషన్ కార్డ్ లలో ఒక్క కుటుంబ సభ్యుని పేరు కూడా చేర్చలేదని ఆయన తెలిపారు. చాలా రేషన్ కార్డ్ లు కారణం లేకుండానే తొలగించారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జుక్కల్ నియోజక వర్గం ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావ్ పేదలకు రేషన్ కార్డ్ లు,ఇందిరమ్మ ఇళ్లు,రోడ్లు,విద్యా, వైద్య సౌకర్యాలు లాంటి అభివృద్ధి కార్యక్రమాలపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో చిన్న కొడప్ గల్ సింగిల్ విండో చైర్మన్ గోకన్ గంగాగౌడ్, కాటేపల్లి శ్రీ కృష్ణయాదవ సంఘం అధ్యక్షులు చౌటకురి శంకర్, కాంగ్రెస్ నాయకులు పాండు నాయక్, భార్యా నాయక్,గురుదాస్, ప్రేమ్ సింగ్ పాల్గొన్నారు.

# త్రిబుల్ ఐటీకి మెంగారం విద్యార్థి ఎంపిక

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న మెంగారం గ్రామానికి చెందిన విద్యార్థి కంచర్ల తరుణి మహబూబ్నగర్ త్రిబుల్ ఐటీకి ఎంపికైనట్లు కాంప్లెక్స్ హెడ్మా స్టర్ శోభారాణి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ పాఠశాలలో ఇదే విద్య సంవ త్సరంలో ముగ్గురు విద్యార్థులు బాసర త్రిబు ల్ ఐటీకి ఎంపిక కావడం జరిగిందని సంతోషం వ్యక్తం చేశారు. పాఠశాలలో మెరుగైన విద్యను విద్యా ర్థులకు అందించడంతోనే త్రిబుల్ ఐటీలకు ఎంపిక కావడం జరుగు తుంద న్నారు. విద్యార్థి తండ్రి బాలాగౌడ్ ఆటో నడిపిస్తూ తమ కూతురి చదివు పట్ల శ్రద్ధ చూపడంతో ఆయనను అభినందించడం జరిగిందన్నారు. విద్యా ర్థి తరుణిని ప్రధానోపాధ్యాయురాలు,పాఠశాల బృందం అభినందిం చారు.

# ప్రభుత్వ ఆర్ట్స్ & సైన్స్ కళాశాలలో ఘనంగా నిర్వహించిన రిజర్వేషన్ డే ఉత్సవం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




ప్రభుత్వ ఆర్ట్స్ & సైన్స్ (ఎ) కళాశాల, కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ కళాశాలలో "రిజర్వేషన్ డే ఉత్సవాన్ని" ఘనంగా నిర్వాహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన కళాశాల ప్రినిపాల్ డా. కె. విజయ్ కుమార్ మాట్లాడుతూ భారతదేశంలో రిజర్వేషన్లకు పునాది వేసిన మొట్టమొదటి రాజు ఛత్రపతి సాహు మహారాజు అని, ఈయన కృషి వల్లనే నేడు ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మహిళ వర్గాలు కొంత మేరకు విద్య, ఉద్యోగ అవకాశాలు పొంది ఆత్మగౌరవంతో జీవిస్తున్నారని తెలియజేశారు.కళాశాల వైస్ ప్రిన్సి పాల్ డా. కె. కిష్టయ్య మాట్లాడుతూ భారత సామాజిక వ్యవస్థలోని అస మానతలను తొలగించడానికి సాహు వేసిన గొప్ప ముందడుగు అనీ, సాహు మహారాజు ముందుచూపును బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాం గంలో పొందుపరిచడం వల్ల అణగారిన వర్గాలకు మేలు జరిగిందన్నారు. బహుజన విద్యార్థి మోర్చ అధ్యక్షులు విఠల్ మాట్లాడుతూ రిజర్వేషన్ లబ్ధి వర్గంగా ఎస్‌సి, ఎస్‌టి, బిసిలను సమాజం ముందు నిలబెట్టే ప్రయత్నం జరుగుతున్నది. ఈ క్రమంలో రిజర్వేషన్ల హేతుబద్ధతను చర్చించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో అధ్యాపకులు రాజేందర్, శ్రీని వాసు రావు, శ్రీనివాస్, బాలాజి, రవి కుమార్, సత్యం, మల్లేష్, ఆంజనేయు లు మరియు విద్యార్థినీ, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్ర మాన్ని విజయవంతం చేశారు.

# భారత జవాన్ల పరాక్రమం ధైర్యానికి దేశభక్తికి ప్రతీక

**సూర్య ఇందూర్**



."కార్గిల్ విజయ్ దివస్,," సందర్భంగా న్యాయవాద పరిషత్ ఆధ్వర్యంలో శనివారం రోజు నగరంలోని ఎల్లమ్మ గుట్ట చౌరస్తాల గల కార్గిల్ అమరవీరుల స్థూపానికి న్యాయవాదులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ మాట్లాడుతూ 1999 జమ్మూ కాశ్మీర్ లడక్ కార్గిల్ జిల్లా పర్వతప్రాంతన్నీ పాకిస్తాన్ సైన్యం ఆక్రమించడాని భారత సైనిక జవాన్లు ధైర్య సాహసలతో సమర్థవంతంగా కార్గిల్ యుద్ధంలో జవాన్లు ప్రాణ త్యాగం చేసి విజయం సాధించడం జరిగిందని మాతృభూమి కోసం భారత వీర జవాన్లు పరాక్ర మం ధైర్యానికి దేశభక్తికి ప్రతీక అని నేటి యువత జవాన్ల దేశభక్తి ధైర్య సాహసం ఆదర్శంగా నడవాలని కోరారు కార్యక్రమంలో న్యాయవాదులు రాజ్కుమార్ సుబేదార్ మాణిక్ రాజు వెంకటరమణ గౌడ్ చిన్న నాయక్ చుక్కాపట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# బాలికల వసతిగృహం ఆరోగ్య శిబిరం

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల కేంద్రంలోని కేజీబీవి బాలికల వసతి గృహంలో శనివారం ఆరోగ్య శిబిరం నిర్వహించినట్లు రాజంపేట వైద్యాధికారి డాక్టర్ విజయ మహాలక్ష్మి తెలిపారు. వైద్యాధికారి మాట్లాడుతూ బాలికలు కు అవగాహన కల్పించి ,వర్షాకాలం సీజన్ వ్యాధుల గురించి అవగాహకల్పిం చాము, వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత గురించి వివరించినాము హ్యాండ్ వాష్ డెమోస్ట్రేషన్.165 మంది బాలికల వైద్య పరీక్షలు నిర్వహించి 68 మంది విద్యార్థులకు మందులు అందజేశారు. అనంతరం ఆరోగ్యం పై అవగాహన కల్పించమన్నారు. ఈ కార్యక్రమంలో హరీష్. హెడ్మాస్టర్ వాణి. సూపర్వైజర్ మంజూర్, గంగామణి, ఏఎన్ఎం నీరజ, ఫార్మసిస్ట్ స్వప్న. పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మాజీ ఎంపీపీ పిప్పిరి ఆంజనేయులు మృతి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి మండల పరిషత్ మాజీ అధ్యక్షులు టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పిప్పిరి ఆంజనేయులు శుక్రవారం మధ్యాహ్నం తీవ్ర అనారోగ్యంతో మృతి చెందారు. మృతి చెందిన భౌతిక కాయం పార్టీ కార్యకర్తలు నాయకులు సందర్శించేందుకు శనివారం నాడు భారీ సంఖ్యలో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఆయన పార్తివ దేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎంకే ముజీబుద్దిన్ శనివారం ఉదయం ఆయన స్వగృహంలో పార్తీవ దేహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో గంప గోవర్ధన్ తో పాటు ఎంకే ముజీవుద్దిన్ ఇంకురి రామ్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి మోహన్ రెడ్డిగేరిగంటి లక్ష్మీ నారాయణ, గైని శ్రీనివాస్ గౌడ్, కుంభాల రవి యాదవ్, అరికెల ప్రభాకర్ యాదవ్, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంట్లో ఉరెసుకొని ఆత్మ హత్య

**సూర్య - మోపాల్**

మోపాల్ మండలంలోని మంచిప్ప గ్రామానికి చెందిన అలకుంట పోశెట్టి రాత్రి తన ఇంట్లో ఉరిసుకొని ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. ఎస్ఎచ్వో సుస్మిత తెలిపిన వివరాల ప్రకారం వ్యవసాయ పనులు చేసుకొని కుటుంబాన్ని పోసిస్తున్న పిశెట్టి ఇటీవల తన కుమార్తె వివాహం చేసారు. కుమారుడు మోహన్ ఉపాధి కోసం గల్ఫ్ దేశానికి వెళ్లారు. భార్య మూడు రోజుల కిందట పుట్టింటికి వెళ్లారు. ఇంట్లో ఒంటరిగా ఉన్న ఆయన అనారోగ్య సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు కారణంగా మనస్థాపనికి గురై ఆత్మ అత్యకు పాల్పడ్డారు. మృతుడి భార్య లక్ష్మి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఎచ్ వో తెలిపారు.

# కొత్త రేషన్ కార్డుల పంపిణీ

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలోని తలమడ్ల, ఆరేపల్లి, శివాయిపల్లి, పొందుర్తి గ్రామాలలో కొత్త రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి పాల్గొన్నారు. స్థానిక ప్రజలకు లబ్ధి చేకూరుస్తూ ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అందరూ అభినందిస్తున్నారు.

# మహిళా డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్స్

**సూర్య మాక్లూర్**

మండలంలోని దాస్ నగర్ లో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్స్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ లావణ్య ఒక్క ప్రకటనలో తెలిపారు.ఎస్సీ విద్యార్థుల నుండి ప్రవేశాలు ఆహ్వానిస్తున్నట్లు 2025-2026 విద్యా సంవత్సరానికి ఎస్సీ కేటగిరీలో మిగిలిన సీట్లకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.ఆసక్తి గల మహిళా అభ్యర్థులు 30వ,తేదీన నేరుగా కళాశాలలో సంప్రదించాలన్నారు. పూర్తి వివరాలకు ఈ క్రింది నంబర్లను 7995010688,9703399752 సంప్రదించాలన్నారు.

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ పై కామారెడ్డి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ మరియు పిసిసి అధ్యక్షుల ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కౌశిక్ రెడ్డి పై కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్లో పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు ఐరేని సందీప్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ మతి తప్పి ఎవరియో మన్ననలు పొందాలని నీచపు ఆరోపణలు కాదు,సాక్ష్యాలతో ఆధారాలు చూపెట్టు మహిళలను అడ్డుపెట్టుకొని గెలిచిన కౌశిక్ రెడ్డి అదే మహిళల పట్ల అనుచితంగా మాట్లాడడం సిగ్గు చేటు.ఫోన్ ట్యాపింగ్ సూత్రదారులు బీఆర్ఎస్ నాయకులే వారు జైలుకు వెళ్లే సమయం దగ్గరకు వచ్చిందని రివర్స్ గేమ్ నీతో మొదలుపెట్టారు హుజూరాబాద్ లో ఎమ్మెల్యే పదవి వదిలేసి హైదరాబాద్ లో కెసిఆర్ కుటుంబానికి వాచ్ మెన్ పని చేస్తున్నావా ఆరోపణలు కాదు ఆధారాలు చూపెట్టాలని ఇప్పటికే చాలాసార్లు చెప్పామని ఇప్పటికైనా పద్ధతి మార్చుకోకపోతే నిన్ను బయట తిరగనివ్వం హద్దులు దాటి ప్రవర్తిస్తే చూస్తూ ఊరుకోమని, ఉద్యోగాల పేరుతో డబ్బులు వసూలు చేసిన చరిత్ర కౌశిక్ రెడ్డిదని, అన్నారు. వార్తల్లో తన పేరు ఉండటం కోసం ఇంటివాళ్ళను కూడా ఫోన్ టాపింగ్ లోకి లాగడం కౌశిక్ రెడ్డి నీచ చరిత్రకు నిదర్శనమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రుల పట్ల చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని,బేషరతుగా క్షమాపణ చెప్పాలని,లేని ఎడల తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అశోక్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోనె శ్రీను, పంపరి లక్ష్మణ్ బిసి సెల్ జిల్లా అధ్యక్షుడు పుట్నాల శ్రీను, రాజా గౌడ్, మాజీ కౌన్సిలర్లు జమీల్, కన్నయ్య, తేజపు ప్రసాద్, బట్టు మోహన్, లడ్డు, మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ సిరాజుద్దీన్, గంప ప్రసాద్, కడెం ప్రవీణ్ సబ్బని శంకర్, సర్వర్ కిరణ్, జమీల్, అనిల్, లక్కపత్ని గంగాధర్, శ్రీధర్, సోఫియాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై రౌడీ షీట్ ఓపెన్ చేయాలి

## - టిపిసిసి జనరల్ సెక్రెటరీ

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై కేసు నమోదు చేసి రౌడీ షీట్ ఓపెన్ చేయాలని, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో బిఆర్ ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని ఎస్సై ఆంజనే యులుకు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాస్వా మ్యంలో ప్రజలతో ఎన్నుకోబడ్డ శాసనసభ్యుడు తన స్థాయిని మరిచి ముఖ్య మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం హేయమైన చర్య అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వెంటనే ముఖ్యమంత్రికి, రాష్ట్ర మంత్రివర్గానికి బహిరంగ క్షమా పణలు చెప్పాలని, లేనిచో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కౌశిక్ రెడ్డిని రాష్ట్రం లో ఎక్కడ తిరగనివ్వరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథా లయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యా ల సుదర్శన్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు కుంట లింగారెడ్డి, మార్కెట్ కమి టీ చైర్మన్ పాత రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాగా రెడ్డి, అంకం రాజు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# సన్న వడ్ల బోనస్ వెంటనే విడుదల చేయాలి

## - టిఆర్ఎస్ డిమాండ్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



రాష్ట్ర ప్రభుత్వం సన్నం వడ్లకు ప్రకటించిన బోనస్ డబ్బులను వెంటనే విడుదల చేసి రైతుల నాదుకోవాలని ఉమ్మడి సదాశివ నగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగేల రాజేశ్వరరావు జిల్లా బీసీ నాయకులు సాయ గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం సదాశివ నగర్ మండలం పద్మాజివాడిచౌరస్తాలో పలువురు రైతులు కలిసి వడ్ల బోనస్ డబ్బులను వచ్చే విధంగా ప్రభుత్వంపై టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తెలిపి ఒత్తిడి తేవాలని కోరారు. ప్రభుత్వము రైతుల నుంచి వడ్లు కొనుగోలు చేసి దాదాపు మూడు నెలలు గడిచినప్పటికిఇంతవరకు బోనస్ డబ్బులు విడుదల చేయకపోవడం ఎంతవరకు సమంజసం మన్నారు. ఒకవైపు రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణలో రైతులకు అమలు చేయడం లేదని ఆరోపించారు. రైతుల ఇబ్బందులు చూసి ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే బోనస్ డబ్బులు విడుదల చేయాలని కోరారు. టిఆర్ఎస్ నాయకులను కలిసిన రైతులు మల్లయ్య కురుమ లింగం ఎల్లయ్య లింగం పల్లి లింగం గంగాధర్ కురుమ చిన్న లింగం తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర ముఖ్యమంత్రి పై అనుచిత వ్యాఖ్య లు చేశాడని నిరసి స్తూ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మను శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను మార్కెట్ కమిటీ కార్యాల యం నుండి సినిమా టాకీస్ చౌరస్తా వరకు శవయాత్ర నిర్వహించి దహ నం చేశారు. అనంతరం టీపీసీసీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి పనులను చూడలేక బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేసేందుకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని వాడుకుంటుందని, వెంటనే బిఆర్ఎస్ పార్టీ, హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరం గ క్షమాపణలు చెప్పాలని లేనిచో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రాష్ట్రంలో ఎక్కడ తిరుగనివ్వ రని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కుంట లింగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, రాజంపేట మండల పార్టీ అధ్యక్షుడు యాదవ రెడ్డి, బీబీపేట మండల పార్టీ అధ్యక్షుడు సుతారి రమేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అందె దయాకర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్య క్షుడు బాల్యాల సుదర్శన్, ప్రైవేటు ఉద్యోగుల జిల్లా సంఘ అధ్యక్షుడు వెంకన్నగారి బాగారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీ తాటిపాముల లింబాద్రి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, పార్టీ నాయకులు నర్సింలు యాదవ్, అంకం రాజు పటేల్ అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# గ్రామాల్లో కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలి

**సూర్య,లింగంపేట్**



వర్షాలు కురుస్తున్నందున గ్రామాల్లో కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ సురేష్ సూచించారు.ఆయన శనివారం ఎంపీడీవో నరేష్ తో కలిసి లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్, మోతే,జగదాంబ తండా వాగులను పరిశీలించారు. నీటి ఉధృత ఎంత ప్రవహిస్తుంది అని గమనించారు.చెరువులు కుంటలు తెగితే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. పురాతన ఇండ్లలో ప్రజలు ఉండకుండా అవగాహన కల్పిస్తు ప్రభుత్వ పాఠశాల ల్లో ఉండేటట్టు చర్యలు తీసుకోవాలని కార్యదర్శులకు ఎంపీడీవో నరేష్ తెలిపారు.వీరి వెంట రెవిన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్,పంచాయతీ కార్యదర్శులు అశ్వక్,అమర్నాథ్ రెడ్డి,సౌమ్య, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

# దిష్టిబొమ్మ దగ్ధం

**సూర్య బీబీపేట్**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన పాడి కౌశిక్ రెడ్డి బిఆర్ఎస్ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బీబీపేట మండల కేంద్రంలో శనివారం నాడు పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. అనంతరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీ సుతారి రమేష్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూమాగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, మైనారిటీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తోట రమేష్, అరుణ్ శర్మ, మల్లు గారి మహేష్, మాదర స్వామి, ఏంబరి వెంకటేశం, కురుమ దేవరాజు, రాకేష్ రెడ్డి, గంభీర్పూర్ లింగం, మీసాల సత్తయ్య, రాజబాబు, ఎల్లేష్,అంకన్న గారి నాగరాజు గౌడ్, తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ఉద్యోగ కార్యవర్గం కు అభినందనలు

## - కామారెడ్డి టీఎన్జీవో

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర టీఎన్జీవోస్ కేంద్ర సంఘంలో జరిగిన టువంటి రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ కార్యవర్గ సమావేశం లో భాగంగా టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ ని మర్యాదపూర్వకంగా కలిసి కామారెడ్డి జిల్లా పక్షాన కేంద్ర సంఘం కార్యవర్గంలో అవకాశం కల్పించిన కాసం శివ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి ధన్యవాదా లు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి జిల్లా కార్యదర్శి ముల్క నాగరాజు మరియు కేంద్ర సంఘ కార్యవర్గ సభ్యులు కాసం శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మాచారెడ్డి జై గౌడ ఉద్యమం మండల అధ్యక్షునిగా బొంబోతుల సురేష్ గౌడ్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



మాచారెడ్డి మండ ల జై గౌడ ఉద్య మం అధ్యక్షునిగా బొంబోతుల సురేష్ గౌడ్ ను నియమించారు. కామారెడ్డి పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో సోమవారం జరిగిన సమావేశంలో జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రంగోల ముర ళి గౌడ్ నియామక పత్రం అందజేశారు. గౌడ కులస్తుల సమస్యల సాధన కోసం కృషి చేయాలన్నారు. తనపై నమ్మకం ఉంచి మాచారెడ్డి జై గోడ ఉ ద్యమం మండల అధ్యక్షునిగా నియమించినందుకు జై గౌడ ఉద్యమం జా తీయ అధ్యక్షులు వట్టికూడి రామారావు గౌడ్ గారికి మరియు జిల్లా అధ్యక్షు లు రంగోల్ల మురళి గౌడ్ ప్రధాన కార్యదర్శి అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్ లకి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో జై గౌడ ఉద్యమం జిల్లా నా యకులు ఇందూరి సిద్ధా గౌడ్, తాటిపాముల ప్రశాంత్ గౌడ్, పాల్గొన్నారు.

# సిద్ధిరామేశ్వర్ నగర్ లో రేషన్ కార్డుల పంపిణీ

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని సిద్ధిరామేశ్వర నగర్ గ్రామంలో శనివారం గ్రామ పంచాయతీ కార్యదర్శి అఖిల నూతన రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు దుర్గ బాబు మాట్లాడుతూ ప్రజా పాలనలో అర్హులైన ప్రజలందరికీ నూతన రేషన్ కార్డులను అందజేయడం జరుగుతుందన్నారు. నూతన రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతర ప్రక్రియ అన్నారు. ఈ కార్యక్రమంలో లింగం, సాయి రెడ్డి, నగేష్, శ్రీనివాస్, సత్తయ్య లబ్ధిదారులు పాల్గొన్నారు.

# బోధన్‌లో కార్గిల్ విజయ్ దివస్

**సూర్య బోధన్**




బోధన్ పట్టణంలోని భారతీయ విద్యార్థి సేన ఆధ్వర్యంలో శనివారం కార్గిల్ విజయ్ దివస్ అమరవీరులకు నివాళులర్పిస్తూ ర్యాలీ కొత్త బస్టాండ్, అంబేద్కర్ చౌరస్తా మీదుగా ఓల్డ్ బస్టాండ్ పెద్ద హనుమాన్ మందిర్ అక్కడి నుంచి యు టర్న్ తీసుకొని అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగింది.భారతీయ విద్యార్థి సేన బోధన్ పట్టణ అధ్యక్షుడు కస్పా లింగం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూల్కె 26న, పాకిస్తాన్‌తో జరిగిన కార్గిల్ యుద్ధంలో భారతదేశం పొందిన విజయాన్ని జరుపుకుంటుంది. ఈ యుద్ధం 1999లో జమ్మూ కాశ్మీర్ కార్గిల్‌లో ఆక్రమిత భూభాగాన్ని తిరిగి పొందడానికి యుద్ధం తీవ్రంగా జరిగింది, నియంత్రణ రేఖ వెంబడి భారత వైపు చొరబడిన పాకిస్తాన్ సైనికులను భారత దళాలు ఎదుర్కొన్నాయి. భారత సైన్యం అపారమైన ధ్కైర్యసాహసాలను మరియు వ్యూహాత్మక ప్రతిభను ప్రదర్శించింది, చివరికి పాకిస్తాన్ దళాలను వెనక్కి నెట్టి ఆ భూభాగాన్ని భారత్‌లో స్వాధీనం చేసుకుంది.ఆ యుద్ధం భారత చరిత్రలో ఒక ముఖ్యమైన క్షణం, దేశ సైనిక పరాక్రమాన్ని మరియు సైనికుల దృఢ సంకల్పాన్ని ప్రదర్శిస్తుందన్నారు. కార్గిల్ విజయ్ దివస్ యుద్ధంలో పోరాడి మరణించిన భారత సైనికుల త్యాగాలను గౌరవిస్తూ వారి ధ్కైర్యం సాహసాలు మరియు దేశభక్తికి భారత ప్రజలు నివాళులర్పించే రోజని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం అధ్యక్షుడు ఎనిగంటి గౌతమ్ గౌడ్, బిల్లా విజయ్, సాగర్ గౌడ్, శివ, కళ్యాణ్,ఆకాష్, అరుణ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హనుమాన్ చాలీసా పారాయణం

**సూర్య బీబీపేట్**



శ్రావణ శనివారం సందర్భంగా ఉదయం హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో హిందూ బంధువులు,హనుమాన్ మాలధారణ స్వాములు, అయ్యప్ప స్వామి మాలధారణ స్వాములు, హిందూ సోదరులు, సోదరీమణులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం తెలిపిన జిల్లా గ్రంథాలయ చైర్మన్

**సూర్య రాజంపేట**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కౌశిక్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి రాజంపేట మండలం పొందుర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తీవ్రంగా ఖండించారు. ఒక ఎమ్మెల్యేలా ప్రవర్తించాల్సిన వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి పై అసభ్యకర వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని అన్నారు. 24 గంటల్లో చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు యాదవ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కృష్ణారావు, అంకం రాజు పాటిల్, సర్పంచ్ గంగా కిషన్, టౌన్ అధ్యక్షుడు బాబు, ఎంపిటీసీ బాల్ రాజ్ గౌడ్, పంబల బాలరాజ్, నందప్ప, సిద్ధగౌడ్ రాజు. పాల్గొన్నారు..

## నిజాంసాగర్ ప్రాజెక్టులోకి 1625 క్యూసెక్కుల ఇన్ ఫ్లో

**సూర్య నిజాంసాగర్**



నిజాంసాగర్ ప్రాజెక్టు లోకి 1625 క్యూసె క్కుల వరద నీరు ఇన్ ఫ్లో గ వచ్చి చేరుతున్నట్లు నీటిపారుదల శాఖ ఏఈఈ సాకేత్ శనివారం సాయంత్రం తెలిపారు. నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్ట సామర్థ్యం 1405 అడుగులకు గాను 1390.66 అడుగుల నీరు నిలువ ఉందని, టీఎంసీలలో 17 80 టీఎంసీలకు గాను 4.32 టిఎం సిల నీరు ప్రాజెక్టులో నిలువ ఉన్నట్లు ఆయన తెలిపారు. ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలో వర్షాలు కురుస్తు న్నందున ప్రాజెక్టులోకి నీరు వచ్చి చేరుతున్న ట్లు ఆయన తెలిపారు.

## పెన్షన్ లను తక్షణమే పెంచి, నూతన పెన్షన్ లను మంజూరు చేయాలి

**సూర్య రెంజల్**



కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లను తక్షణమే పెంచాలని, నూతన పెన్షన్లను మంజూరు చేయాలని విహెచ్ పిఎస్ జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశి అన్నారు. రెంజల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన చేయూత పెన్షన్ దారుల మహా గర్జన సన్నగా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు రూ 6000, మరియు వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలు నేత, గీత,బీడీ కార్మికులతో పాటు అన్ని రకాల చేయుత పెన్షన్లను రూ.4000 రూపాయలుపెంచాలి, కండరాల క్షీణతవారికి 15000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకోటానికి గౌ,,పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ఆగస్టు 13 న హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో పెన్షన్ దారుల మహాగర్జనను నిర్వహిస్తున్నారని, ఈ యొక్క సభను విజయవంతం చేయుట కోసం ఈ యొక్క సన్నాక సదస్సు నిర్వహిస్తున్నాం.చలో హైదరాబాద్ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కంటేశ్వర్ బీరప్ప, ఉపాధ్యక్షులు షేక్ సలీం, ఎమ్మార్పీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లసింగారి భూమయ్య మాదిగ, జిల్లా సహాయ కార్యదర్శి పోశెట్టి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మోహన్, మండల నాయకులు గంగాధర్, హనుమాన్లు,భూమవ్వ, ప్రకాష్, పెన్షన్ దారులు తదితరులు పాల్గొన్నారు.

## కార్ ను ఢీ కొట్టిన ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సు - మహిళా మృతి

**సూర్య మాక్లూర్**



మండలంలోని దాస్ నగర్ కూడలి వద్ద శనివారం ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్ కార్ ను ఢీ కొట్టిన ఘటన లో మహిళా మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది.మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ కథనం ప్రకారం మండల కేంద్రానికి చెందిన షేక్ సోహెల్ తన కుటుంబ సభ్యులతో కలిసి కారు లో నిజామాబాద్ వెళ్తుండగా దాస్ నగర్ కూడలి వద్ద నిజామాబాద్ వైపు మలుపుతుండగా నిజామాబాద్ వైపు నుండి ఆర్మూర్ వెళ్తున్న ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సు అతివేగంగా అజాగ్రత్తగా వచ్చి కారు ను ఢీ కొట్టగా కారు లో ఉన్న మహమ్మదికి తీవ్ర గాయాలు కాగా ఆసుపత్రికి తరలిస్తుండగా మరణించడం జరిగింది.మిగతా కుటుంబ సభ్యులకు గాయాలు కావడంతో నిజామాబాద్ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.మృతురాలి భర్త షేక్ అహ్మద్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## బోర్లం బసవేశ్వర ఆలయంలో పూజలు

**సూర్య-బాన్సువాడరూరల్**



శ్రావణమాసం మొదటి శనివారం పురస్కరించుకొని మండలంలోని బోర్లం బసవేశ్వరా లయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోర్లం బసవేశ్వర ఆలయం మఠపీఠాధిపతిశ్రీ సద్గురు సోమలింగ శివాచార్య మహారాజ్ ఆధ్వర్య ంలో ఘనంగా పూజలు జరిగాయి. శ్రావణ మాసం మొదటి శనివారం సందర్భంగా బోర్లం మాజీ ఎంపిటిసి సభ్యురాలు శ్రీమతి పెద్దపట్లోల శ్రావణి దేవేందర్ రెడ్డి దంపతు లు శ్రీఆదిబసవేశ్వర ఆలయంలో అభిషేకం అర్చన పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సద్గురు సోమలింగ శివచార్య మహారా జ్ ని శాలువాతో ఘనంగా సన్మానించి ఆశీర్వాదం తీసుకున్నారు. గ్రామాలు పాడి పంటలతో, ప్రజలు సుఖ సంతో షాలతో ఉండాలని భగవంతుని ప్రార్థించినట్లు తెలిపారు. కార్యక్రమంలో శ్రీ సద్గురు సోమలింగ శివాచార్య మహారాజ్, అది బసవేశ్వర ఆలయంలో ప్రత్యేక హోమం నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేపట్టారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోళ్ల దేవేందర్ రెడ్డి, శ్రీధర్ పూజారి, గురు లింగ్ పూజారి, మంజునాథ్ ,ప్రశాంత్ రెడ్డి సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత

**సూర్య రెంజల్**



నిరుపేద కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేందుకై సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ను అందించినట్లు మాజీ ఎంపిటిసి నీరడి సాయిలు అన్నారు. శనివారం రెంజల్ మండలంలోని కూనేపల్లి గ్రామానికి చెందిన శివ చరణ్ కు మంజూరైనటువంటి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుపేదలకు ఆర్థికంగా ఆదుకునేందుకు,అనారోగ్యానికి గురై, చికిత్సకు అయినటువంటి ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకున్న వారికి,మంజూరైనటువంటి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. నిరుపేదలను ఆదుకునేందుకే ముఖ్యమంత్రి సహాయ నుండి నిధులను మంజూరు చేస్తూ ఆర్థికంగా ఆదుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఒడ్డెక్క మోహన్, రోడ్డ లింగం, రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.

## వాగ్దేవి విద్యానికేతన్ లొ కార్గిల్ విజయ్ దివస్

**సూర్య బోధన్ రూరల్:**




నిజామాబాద్ జిల్లా సాలూర మండల కేంద్రంలోని వాగ్దేవి విద్యానికేతన్ పాఠశాలలో శనివారం కార్గిల్ విజయ్ దివస్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్ రెడ్డి కార్గిల్ యుద్ధం గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం కార్గిల్ యుద్ధంలో అసువులుబాసిన అమరవీరులను వారు స్మరించుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే గ్రామాలలో పర్యటన

**సూర్య - మోపాల్**



నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి శని వారం నిజామా బాద్ రూరల్ గ్రా మాలలో పర్యటించారు. ఉదయం మోపాల్ మండలంలోని కాల్పోల్ గ్రామం ములో విషజ్వరాలతో అనారోగ్యం బారిన పడిన వారిని పరామర్శించారు. తర్వాత మంచిప్ప గ్రామములో PACC బాడిసి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన గోదామును ప్రారంభించారు. మోపాల్ మండల కేంద్రంలోని RSS గార్డెన్స్ లో రేషన్ కార్డులు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# తాళ్ల రాంపూర్ లో న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమ నిర్వహణ

**సూర్య ఏర్గట్ల**

నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండలంలోని తాళ్ల రాంపూర్ గ్రామంలో జిల్లా సేవఅధికార సంస్థ నిజామాబాద్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా న్యాయమూర్తి శ్రీమతి జీవిన్ భారతలక్ష్మి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య విచ్చేసి ప్రజల్లో చట్టంపై అవగాహన కార్యక్రమం కల్పిస్తూ అలాగే చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారికి చర్యలు ఉంటాయని తెలిపారు. ప్రజల రక్షణ కొరకు రాజ్యాంగ బద్దంగా చట్టం ఉండగా రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా ఆర్మూర్ డివిజన్ పరిధిలో గ్రామంలో విడిసిల ఆగడాలు రాచరిక పాలన కంటే ఎక్కువ అవుతున్నాయని వారి పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. గ్రామ అభివృద్ధి కమిటీ పేరట చట్టాన్ని చేతిలోకి తీసుకొని ఇష్ట రీతిగా ప్రవర్తిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని వారికి వారి




కుటుంబ సభ్యులకు పాస్పోర్ట్ రాకుండా చర్యలు తీసుకుంటామని, కొత్త చట్టం ప్రకారం ఆస్తులు కూడా జప్తు చేస్తామని సిపి హెచ్చరించారు. గ్రామాలలో ఇప్పటికైనా గ్రామ అభివృద్ధి కమిటీలు తమ మాట వినని వారిని ఇబ్బంది లకు గురి చేస్తే చట్టం తన పని తాను చేస్తుందని గ్రామ వృద్ధి కమిటీ అనేది గ్రామాన్ని అభివృద్ధి చేసుకో డానికి మాత్రమేనని,గ్రామస్తులపై ఎటువంటి చర్యలు తీసుకునే హక్కులు లేవని దానికి ఒక చట్టం అంటూ ఉంటుందని తెలియజేశారు.అనంతరం జిల్లా జడ్జి శ్రీమతి జివిఎన్ భారతలక్ష్మి మాట్లాడుతూ గ్రామాల్లో కమిటీల పేరిట అరాచకాలు చేస్తున్నారని చట్ట బద్ధంగా కాకుండా కమిటీలు ఏర్పాటుపై ఆందోళన వ్యక్తం చేస్తూ గ్రామ కమిటీల ఆగడా లు అడ్డుకట్ట వేయకపోతే చట్టం తన పని తాను చేసుకుంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మహిళల ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలపై ఎటువంటి అఘాయి త్యాలు జరిగిన అవమానాలు జరిగిన పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని గ్రామ కమిటీలను ఆశ్రయించవద్దని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజా సంఘాల నాయకులు ప్రభాకర్ రెడ్డి, వెంకట్, షేక్ హుస్సేన్, బంగారు సాయి, పలువు రు అడ్వకేట్లు ఆర్మూర్ ఏసిపి వెంకటేశ్వర్, మోటార్ వెహికల్ అధికారి వివేకానంద రెడ్డి తదితరులు చట్టాలపై ప్రసంగించారు.

# కెమిస్ట్రీలో సూర్యంకు డాక్టరేట్ పట్టా

**సూర్య,లింగంపేట్**



కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలం పోతాయి పల్లి గ్రామానికి చెందిన నీరడి సూర్యం శనివారం డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీలోని కెమిస్ట్రీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కొత్త లక్ష్మారెడ్డి పర్యవేక్షణలో సింథసిస్, క్యారెక్టరైజేషన్, ఆప్టికల్ మ్యాగ్నెటిక్ ప్రాపర్టీస్ ఫోటో క్యాటేలిటిక్ అండ్ బయాలజికల్ యాక్టివిటీ ఆఫ్ మాంగనీస్, ఏటర్బియం,యట్రియం,నియోడైమియం అండ్ డిస్ప్రోసియం డోప్డ్ కోబాల్ట్ నానో ఫేరైట్స్ అనే అంశంపై పరిశోధన చేసారు. ఆయన పరిశోధన చేసిన పత్రాలు వివేద జాతీయ అంతర్జాతీయ పత్రికలో ప్రచురించబడ్డాయి. ఆయన కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ జాతీయ అర్హత పక్షులు కూడా ఉత్తీర్ణత సాధిఎంచినట్లు గ్రామస్తులు తెలిపారు. ఆయనను పరిశోధన పర్యవేక్షణ డాక్టర్ లక్ష్మీరెడ్డి,ప్రొఫెసర్స్ మనోహర్, రాంచందర్,మురళీధర్ రెడ్డి,విజయ్ కుమార్, దేవదాస్,మిత్రులు గ్రామస్తులు అభినందించారు.

## ఆర్ఎంపి, పిఎంపి లు పరిధికి మించి వైద్యం చేయకూడదు

**- సబ్ కలెక్టర్**

**సూర్య-నసురుల్లాబాద్.**



ఆర్ఎంపి, పిఎంపి లు తమ పరిధికి మించి వైద్యం చేయ వద్దని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి సూచించా రు. మాత శిశు ఆసుపత్రిలో శనివారం డివిజన్ పరిధిలోని ఆర్ఎంపి, పిఎంపి లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. క్లినిక్ లకు వచ్చే రోగులకు ఫస్ట్ ఎయిడ్ మాత్రమేచేయాలని,యాంటీబయటిక్స్ మందులు, ఇతర హై డోస్ మందు లు ఇవ్వద్దని సూచించారు. మలేరియా, డెంగీ, పోలియో కేసులు వస్తే వైద్యాధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు.పరిమితికిలోబడే వ్యాధులు కు మాత్రమే వైద్యం అందించాలని, రోగుల ప్రాణాలతో చెలగాటమాడితే చర్య లు తప్పవని హెచ్చరించారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ సబ్ సెంటర్లు ఉన్నా యని, ప్రజలు అక్కడికి వెళ్లి వైద్యం చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీఐ అశోక్, వైద్యులు రోహిత్, సి హెచ్ ఓ దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

## పార్క్ చేసిన బైకు చేరి

**సూర్య- నవీపేట్**

మేకల సంతలో పార్క్ చేసిన బైకు చోరీకి గురైందని ఎస్ఐ వినయ్ కుమార్ తెలిపారు. వివరాల్లోకి వెళ్తే. రెంజల్ గ్రామానికి చెందిన ఆనంద్ (41) శనివారం ఉదయం నవీపేట్ మండల కేంద్రంలో ప్రతి శనివారం నిర్వహించే మేకల సంతకు తన హెచ్ఎఫ్ డీలక్స్ బైక్ పై వచ్చి మార్కెట్లో గల బాత్రూం లో వద్ద పార్కు చేసి సంతలోకి వెళ్లి తిరిగి వచ్చేసరికి బైక్ పార్కింగ్ చేసిన స్థలంలో లేకపోయేసరికి చుట్టు ప్రక్కల వెతికిన కనిపించకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదుచేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

### కేజీబీవి, యుఆర్ఎస్ ఉపాధ్యాయులకు

# సాధారణ బదిలీలు చేపట్టాలి

**- టియూస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఓ.రమేష్ డిమాండ్**

**సూర్య బాల్కొండ /ముప్కాల్**



కేజీబీవీ, యు ఆర్ ఎస్,సిబ్బందికి స్పౌజ్, మ్యూచువల్ బదిలీలకు అనుమతితో పాటు ఖాళీల్లో సాధారణ బదిలీలకు కూడా అవకాశం ఇవ్వాలి టిఎస్ యుటిఎఫ్.( టీ ఎస్ యూ టీ ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఓ.రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో, సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యయులు,ఉద్యోగుల దంపతులకు (స్పౌజ్), పరస్పర(మ్యూచువల్) కేటగిరీలో బదిలీలకు దరఖాస్తు చేసుకో వాలని, వారి వివరాలను ఎస్పీడి కార్యాలయానికి పంపాలని ఆదేశిస్తూ సమగ్ర శిక్ష, రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ మెమో నెం 3638 ద్వారా ఉత్తర్వులు ఇచ్చారు. ఈ ఉత్తర్వులను టిఎస్ యుటిఎఫ్ స్వాగతిస్తున్నది. అయితే ఇటీ వల పలు కెజిబివిలు అప్ గ్రేడ్ అయ్యాయి. కొందరు సిబ్బంది ఇతర ఉద్యో గాలకు పోవడంతో ఖాళీలు ఏర్పడ్డాయి. పలువురు సిబ్బంది అతి తక్కువ వేతనంతో దూరప్రాంతాల్లో పని చేస్తూ బదిలీలు కోరుకుంటున్నారు. గత మూడు సంవత్సరాల్లో బదిలీలు జరిగినా వారిలో చాలా మందికి అవకాశం రాలేదు. వారికి మేలు జరిగే విధంగా నూతనంగా మంజూరైన, ఖాళీగా ఉన్న పోస్టుల్లో సాధారణ బదిలీ (షిఫ్టింగ్) కి అవకాశం కల్పించాలని రమేష్ ప్రభుత్వాన్ని కోరారు.

## ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ కిరణ్మయి

**సూర్య,బీర్కూర్**



బీర్కూరు మండలం లోని బరం గేడిగి ప్రాథమిక పాఠశా లలను శనివారం రోజు సబ్ కలెక్టర్ కిరణ్మయి ఆకస్మిక తనిఖీ చేశా రు. గత మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షానికి స్కూలు పైకప్పు గోడలను పరిశీలించి పాఠశాల ఉపాధ్యాయులకు తగు సూచనలను చేశారు. పాఠశాల ఆవరణ లో కలియ తిరుగుతూ పరిసరాలను పరిశీలించి, నీరు రాకుం డా తగిన జాగ్రత్తలు ఏర్పాటు చేసుకోవాలని ఆమె తెలిపారు. తదనంతరం విద్యార్థుల తో మాట్లా డి వసతుల గురించి, మధ్యాహ్నం భోజనం గురించి విద్యార్థులకు అందుతు న్నటువంటి సేవలను అడిగి తెలుసుకున్నా రు. ఆమె వెంట మండల తహ సిల్దార్ భుజంగరావు, డిప్యూటీ తాహసిల్దార్ రవికుమా ర్, గిర్దావర్ విజయ్ కుమార్ పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు ఉన్నారు.

## పరువల్లు తొక్కుతున్న పెద్ద వాగు

**సూర్య,లింగంపేట్**



గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు చెర్వులు కుంటలు పారుతుండడంతో రైతులు శనివారం హర్షం వ్యక్తం చేసారు.వర్షకాలం ప్రారంభంలో మురిపించిన వరుణ దేవుడు నెల రోజులపాటు మొఖం చాటేసాడు.దాంతో వర్షాలు పడకపోవ డంతో రైతులు అందోళన చెందారు. విస్తారంగా వర్షాలు పడుతుండంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు.లింగంపేట్ పెద్ద వాగు పరువళ్ళు తొక్కు తుండడంతో పెద్ద వాగు పరిసర ప్రాంతాల్లో ఉన్న రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

## పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**- సీనియర్ నేత తోట గంగాధర్**

**సూర్య బోధన్ రూరల్**



నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ల వేళలా అండగా ఉంటుందని బోధన్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోట గంగాధర్ భరోసా ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా శనివారం బోధన్ మండలం భవానీపేట్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు.పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పాలన సాగుతుంది అని కొనియాడారు.నిరుపేద కుటుంబాలకు సన్న బియ్యం అందించిన ఘనత ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుంది అన్నారు.పేద ప్రజల ఆదరణ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు బోయపాటి శివరాం ప్రసాద్, లింగారాం,సుబ్బారావు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

### కుక్క కాటు కు చికిత్స పొందుతున్న,

## క్షతగాత్రులను పరామర్శించిన ఆర్డిఓ

**- ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులతో చర్చిస్తున్న ఆర్టీవో పార్థసహారెడ్డి**

**సూర్య,ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణంలో కుక్కలు కోతులు ఎవరిని పడితే వారిని కరవడం తో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షత గాత్రులను ఎల్లారెడ్డి ఆర్డిఓ పార్థసింహారెడ్డి అకస్మాత్తుగా ఆసుపత్రిని సందర్శించారు, వైద్యులు అందిస్తున్న చికిత్స పట్ల నేరుగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలో ఆర్డీవో రోగుల పట్ల వైద్యులు అందిస్తున్న చికిత్స సేవల పట్ల రోగులను క్షతగాత్రు లను అడిగి తెలుసుకున్నారు. శనివారం ఎల్లారెడ్డి పట్టణంలో కుక్కల కాటు కు బలైన క్షతగాత్రులను పలకరించారు. వైద్యం పట్ల ఆందోళన చెందడం అవసరం లేదని, మీకు కావలసిన వైద్యం వైద్యులు అందిస్తారని అందుబా టులో లేని, మందులను జిల్లా ఆసుపత్రి నుండి తెప్పించి మీకు వైద్యం అదే విధంగా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు చర్యలు తీసుకుంటారని ఆర్డీవో పాత సింహారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రస్తుతం డ్యూటీలో ఉన్న వైద్యులు హిందుజా ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డులు పంపిణీ

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలం అన్నారం గ్రామంలో నూతన రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందని రాజంపేట మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్, కామారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ సుభాష్ నాయక్ తెలిపారు ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుంచి రేషన్ కార్డు లేక పేద ప్రజలు ఎన్నో పథకాలు కోల్పోవడం జరిగిందని తెలిపారు కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో ప్రతి పేదవారికి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశం కోసం అమరులైన సైనికులకు అండగా ఉండాలి

**సూర్య- బిక్కనూర్**




దేశం కోసం తమ ప్రాణాలను వదిలిన అమర జవాన్ కుటుంబాలకు దేశ ప్రజలు అండగా ఉండాలని, మండల ంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయు రాలు ప్రసూన దేవి విద్యార్థు లకు సూచించారు. శనివారం పాఠశాలలో కార్గిల్ విజయ్ దివాస్ కార్యక్ర మాన్ని నిర్వహించారు.26 సంవత్సరాల క్రితం భారత సైనికులు ఎంతోమంది అమరులై పాకిస్తాన్ తో యుద్ధంలో విజయం సాధించార న్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి ఆఫీసర్ అనిల్ కుమార్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే, కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని శనివారం బోధన్ శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సందర్శించారు. అంతకుముందు కలెక్టర్ మాతాశిశు ఆరోగ్య కేంద్రం(ఎంసీహెచ్), క్రిటికల్ కేర్ యూనిట్ లతో కూడిన భవన సముదాయాన్ని పరిశీలించారు. అనంతరం జీజీహెచ్ లో ఆసుపత్రి పనితీరుపై సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే, కలెక్టర్ సమీక్ష జరిపారు. ఒక్కో విభాగం వారీగా రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, డాక్టర్లు, సిబ్బంది ఖాళీలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, ఇంకనూ కొత్తగా సమకూర్చాల్సిన సదుపాయాలు తదితర వాటి గురించి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అడిగి తెలుసుకు న్నారు. వైద్య సేవలను మరింతగా మెరుగుపర్చాలని, అవసరమైన అన్ని వసతులు సమకూరుస్తామని సూచించారు. వివిధ వైద్య సేవల కోసం ప్రతిరోజు 1800 నుండి 2000 మంది వరకు అవుట్ పేషంట్ రోగులు జీజీహెచ్ కు వస్తున్నారని, దీనిని దృష్టిలో పెట్టుకొని అన్ని విభాగాల పనితీరు మెరుగుపడేలా చూడాలన్నారు. అన్ని విభాగాలలో 180 మంది వైద్యులు, సరిపడా సిబ్బందితో పాటు అధునాతన వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు జీజీహెచ్ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. మేజర్, మైనర్ సర్జరీలతో పాటు షుగర్, బీపీ, డెంగ్యూ, మలేరియా, థైరాయిడ్ వంటి వ్యాధి నిర్ధారణ టెస్టులు ఉచితంగా చేస్తారని, ప్రైవేట్ ఆసుప త్రుల్లో వీటికి వేల రూపాయల రుసుము వసూలు చేస్తారని అన్నారు. అన్ని విభాగాలలో ప్రైవేట్ తో పోలిస్తే ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే నిపుణులైన వైద్యులు, వారికి అనుబంధంగా మెడికోలు ఉన్నారని గుర్తు చేశారు. రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా జీజీహెచ్ లో కీలు మార్పిడి శాస్త్ర చికిత్సలు నిర్వహిస్తుండడం జరుగుతోందని, డెంటల్ విభాగం ఆధ్వర్యంలో ఎంతో ఖర్చుతో కూడుకుని ఉన్న సర్జరీలను కూడా స్థానికంగా చేస్తున్నారని అన్నారు. విద్యారంగం తరహాలోనే వైద్య రంగం పని తీరును మరింతగా మెరుగుపర్చాలనే కృత నిశ్చయంతో ప్రభుత్వం ముందుకెళ్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ మేరకు ఆసుపత్రికి అవసరమైన ఆధునాతన వైద్య పరికరాలు, ఇతర మౌలిక సదుపా యాల కోసం నిధులు మంజూరు చేయిస్తా మని అన్నారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థను, టాయిలెట్లను చక్కదిద్దాలని, లీకేజీలను అరికట్టాలని, ఫ్లోరింగ్, ఆసుపత్రి ముందు భాగంలో కిటికీల అద్దాలకు యుద్ధ ప్రాతి పదికన మరమ్మతులు చేపట్టి, నెల రోజుల లోపు పనులు పూర్తి చేయాలని ఇంజినీరింగ్ విభాగం అధికారులకు గడువు విధించారు. పదిహేను సంవత్సరాల క్రితం నిర్మించిన ఆసుపత్రి కావడం వల్ల నిర్వహణ పరమైన లోపాలను కూడా చక్కదిద్దేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జీజీహెచ్ తో పాటు బోధన్, ఆర్మూర్ తదితర ప్రాంతాల్లోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో నెలకొని ఉన్న చిన్న చిన్న ఇబ్బందులను అధిగమించి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే వెంట రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నుడా చైర్మన్ కేశ వేణు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# కామారెడ్డిలో కిమ్స్, రోటరీ ఐఎంఏ వారి సౌజన్యంతో ఉచిత క్యాన్సర్ పరీక్ష శిబిరం...

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కళాభారతి ఆడిటోరియం కామారెడ్డిలో రోటరీ క్లబ్, కిమ్స్, ఐఎంఏ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ విచ్చేసి ఈ ఉచిత క్యాన్సర్ శిబిరం ద్వారా నిర్వహిస్తున్న వైద్య సేవలను పరిశీలించి జిల్లాలో ఇలాంటి క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు రోటరీ క్లబ్, ఐఎంఏ,కిమ్స్ హాస్పటల్ వారిని అభినందించారు. పేద ప్రజల అధికంగా ఉన్న ఈ జిల్లాలో ఇలాంటి శిబిరాల వల్ల ప్రజల ఆరోగ్యానికిమంచి మేలు జరిగే అవకాశం ఉందని ఇలాంటి శిబిరాలు మరిన్ని నిర్వహించేందుకు కృషి జరగాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో %ణబౌా% ప్రమీల, కిమ్స్ హాస్పిటల్ డాక్టర్ మధు, రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ ఆర్కె గ్రూప్ ఆఫ్ కాలేజెస్ సీఈఓ డాక్టర్ యం జైపాల్ రెడ్డి, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ గీరెడ్డి రవీందర్ రెడ్డి, ఎల్లారెడ్డి సిడిపిఓ రాణి హాజరై జ్యోతి ప్రజ్వల చేశారు. రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో కిమ్స్ హాస్పిటల్ వారు ఉచిత క్యాన్సర్ శిబిరం ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. దాదాపు 300 మంది ఈ క్యాన్సర్ పరీక్ష చేసుకోవడం జరిగిందని తెలియజేశారు. జిల్లాలో మొదటి సారి ఈలాంటి శిబిరం నిర్వహించడం వలన చాలా మంది నిరుపేదలకు ఉపయోగపడిందని చెప్పినారు. కిమ్స్ డాక్టర్ మధు మాట్లాడుతూ కామారెడ్డి ఐయంఏ, రోటరీ క్లబ్ వారి సహకారం తో ఉచిత క్యాన్సర్ శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ ఉచిత వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలకు అభినందనలు తెలిపారు. క్యాన్సర్ వ్యాధి భయానిక వ్యాధి కాదని, ప్రజలు క్యాన్సర్ పరీక్షలు చేసుకోవడం వల్ల ముందస్తుగా క్యాన్సర్ మహమ్మారిని అరికటవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు శంకర్,సెక్రటరీ సబ్బాని కృష్ణ హరి, ట్రెజరర్ వెంకట రమణ,రోటరీ సభ్యులు రాజనర్సింహ రెడ్డి, డా బాలరాజు, సుధాకర్ ,నాగభూషణం పాల్గొన్నారు. నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా అదృశ్యంపై కేసు నమోదు దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**సూర్య ఎల్లారెడ్డి**



యువతి అదృశ్యం ఎల్లారెడ్డి మండలంలోని బిక్కనూరు గ్రామానికి చెందిన సౌందర్యా అనే మహిళా అదృశ్యం అయినట్లు వారి కుటుంబ సభ్యులు, తల్లి సాయవ్వ ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అదృశ్యమైన మహిళా తల్లి సాయవ్వ ఫిర్యాదు మేరకు, ఎల్లారెడ్డి ఎస్ఐ మహేష్ కేసు నమోదు చేసుకుని ఆయన తెలిపిన వివరాల ప్రకారం, ఎల్లారెడ్డి మండలం బిక్కనూరు గ్రామానికి చెందిన సాయవ్వ కు ఇద్దరూ  కూతుర్లు, చిన్న కూతురు అయిన సౌందర్య వయసు 20 సంవత్సరాలు తన భర్త తో కలిసి తల్లిగారి ఇంటి వద్దనే ఉంటుంది. ఆదివారం అదృశ్యమైన మహిళా తల్లి, సాయమ్మ ఆదివారం చర్చికి వెళ్దామని కూతుర్ని రమ్మని అడగగా మీరు వెళ్లి రండి నేను ఇంటి వద్దనే ఉంటానని చెప్పి తల్లి వచ్చేవరకు తన కూతురు కనిపించకుండా పోయిందని, కంగారు తిన్న తల్లి తన కుటుంబ సభ్యులకు చుట్టాలకు బంధువులకు సమాచారం అందించడంతో ఎక్కడ ఆచూకీ లభించకపోవడంతో ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ మహేశ్ తెలిపారు. అదృశ్యమైన మహిళా తల్లి ఫిర్యాదు మేరకు, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ మహేష్ తెలిపారు.

# మోతే గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎల్లాల రాజిరెడ్డి

**సూర్య, లింగంపేట్**



లింగంపేట్ మండలం మోతే గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎల్లాల రాజిరెడ్డిని శనివారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ నియమించి నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర నారగౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో గ్రామ అధ్యక్షుడుగా నియమించి నందుకు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేస్తు పార్టీ ఆదేశాలకు మేరకు కట్టుబడి ఉంటానని ఎర్కొన్నారు.

# మళ్లీ కనిపించిన చిరుత పులి..

**సూర్య నవీపేట్**

బినోల శివారు తన పొలంను అడవి పందులు పాడు చేస్తున్నాయని గురువారం రాత్రి చూడడా నికి వెళ్లిన ఆయిటి మురళి కి వరి నాట్లు వేసిన పొలం గట్లపై చిరుత పులి కనిపించడంతో భయ భ్రాంతులకు గురై తిరిగి వచ్చాడు. శుక్రవారం అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో బీట్ ఆఫీసర్ సుధీర్ ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి సమాచారాన్ని సేకరించిన విషయం తెలిసిందే. తాజాగా శనివారం ఉదయం నందిగాం గ్రామ సమీపంలో పశువుల కాపరికి గుట్టపై చిరుత పులి కనిపించడంతో కొండపై ఉన్న చిరుత పులి దృశ్యాలను తన ఫోన్ లో చిత్రీకరించాడు. గుట్టలో పులి ఉన్న విషయం నిర్ధారణ కావడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అటవీ శాఖ అధికారులు వెంటనే చిరుతను బంధించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# రెసిడెన్షియల్ స్కూల్, అంగన్వాడీ సెంటర్లను తనిఖీ చేసిన కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



డిచ్పల్లి మండలం ధర్మారం (బి) గ్రామంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల/కళాశాలతో పాటు, అంగన్వాడీ సెంటర్, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ముందుగా బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన కలెక్టర్, విద్యార్థినులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తుండడాన్ని గమనించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి పక్షం రోజులకు ఒకసారి తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, అవసరమైన వారికి చికిత్సలు అందేలా చూడాలని ఆదేశించారు. గురుకులంలో 640 మంది విద్యార్థినులు ఉండగా, వారికి నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించాలని కలెక్టర్ సూచించారు. మెనూను పరిశీలించి, తదనుగుణంగా ఆహార పదార్థాలు ఉన్నాయా లేవా అని తనిఖీ చేశారు. అనంతరం ఒకే ప్రాంగణంలో కొనసాగుతున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. అంగన్వాడీలో చిన్నారుల హాజరు, వారికి అందిస్తున్న పౌష్టికాహారం, నేర్పిస్తున్న ఆటపాటల గురించి వివరాలు తెలుసుకున్నారు. ప్రతిరోజు కోడిగుడ్డు అందించాలని సూచించారు. ప్రాథమిక పాఠశాలలో మన ఊరు – మన బడి కింద పనులు పాక్షికంగా చేపట్టి, అర్థాంతరంగా నిలిపి వేయడాన్ని గమనించిన కలెక్టర్, వెంటనే వాటిని పూర్తి చేసి తరగతి గదుల కోసం వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందించాలని, విద్యార్థుల నమోదుతో పాటు క్రమం తప్పకుండా వారు బడికి వచ్చేలా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని సూచించారు.

# వైద్యులు అందిస్తున్న సేవలు అభినందనీయం

**జిల్లా ప్రత్యేక అధికారి రాజీవ్ గాంధీ హనుమంతులి**

**సూర్య- బిక్కనూర్**



మండలంలో వైద్యులు అందిస్తున్న వైద్య సేవలు అభినందనీయమని జిల్లా ప్రత్యేక అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవల వివరాలను రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో ఉన్న మందుల గదిలోని మందులను పరిశీలించారు. వివిధ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసే గదిని పరిశీలించి పరీక్షల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తో కలిసి వైద్య శాఖ ఆధ్వర్యంలో అందుతున్న సేవలపై సమీక్ష నిర్వహించారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా వైద్యాధికారులకు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అంతకుముందు జిల్లా ప్రత్యేక అధికారిగా నియమితులై తొలిసారి జిల్లాకు వచ్చిన రాజీవ్ గాంధీ హనుమంతుకు జిల్లా కలెక్టర్ పుష్పగుచ్చాన్ని ఇచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చందర్ నాయక్, జిల్లా వైద్యాధికారి చంద్రశేఖర్, ఉప వైద్యాధికారి ప్రభు కిరణ్, ఎమ్మార్వో సునీత, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, మండల వైద్యురాలు హేమీమా, మండల ఆయుష్ వైద్యుడు వెంకటేశ్వర్లు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వినయ్ రెడ్డీ

**సూర్య మాక్లూర్**



మండలంలోని చిక్లీ గ్రామంలో ఇటీవలే హత్యకు గురై మరణించిన ర్యాపని చిన్న గంగారాం కుటుంబాన్ని ఆర్మూర్ నియోజకవర్గ ఇంఛార్జి వినయ్ కుమార్ రెడ్డి శనివారం పరామర్శించడం జరిగింది.బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది.అనంతరం గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు వినయ్ కుమార్ రెడ్డిని కలిసి గ్రామంలో గల పలు సమస్యల గురించి తెలపగా వినయ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించి పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతన్నారు.గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవి ప్రకాష్,విండో ఛైర్మెన్ అశోక్,మాజీ విండో ఛైర్మెన్ దయాకర్ రావు, కాంగ్రెస్ నాయకులు షబ్బీర్,గంగాధర్,రమేష్,గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు సంజీవ్,రాజు,రాజేశ్వర్,తదితరులు పాల్గొన్నారు.

# పిచ్చికుక్కల స్వైర విహారం.. బిక్కుబిక్కుమంటున్న ప్రజలు

## - పట్టించుకోని అధికారులు -. ఆస్పత్రిలో లేని మందులు

సూర్య ఎల్లారెడ్డి

పేరుకు మున్సిపాలిటీకానీ.. ఎటు చూసినా కుక్కలు, కోతుల బెడద. కుక్కలు స్వైర విహారం చేస్తూ దొరికిన వారిని దొరికినట్లు కరుస్తుంటే కోతులు ఇల్లు పీకి పందిరేస్తున్నాయి. ఇది కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని పరిస్థితి. పట్టణ కేంద్రంలో కోతులు కుక్కలు బెడదతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పదుల సంఖ్యలో స్వైర విహారం చేస్తున్న కుక్కలు ప్రజలను భయందోళనకు గురిచేస్తున్నాయి. ఎప్పుడు ఎటు నుంచి కుక్క వచ్చి గాయాలపాలు చేస్తుందోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇవాళ ఒకే రోజు ఏకంగా 10 మంది వరకు కుక్క కాటుకు తీవ్ర గాయాల పాలయ్యారు. దొరికిన వాళ్లను దొరికినట్లుగా కరిచి గాయాలపాలు చేసింది. చేసేదేం లేక బాధితులు ప్రభుత్వ ఆసుపత్రికి టీకా కోసం వెళ్తే.. తమ దగ్గర కుక్క కాటుకు మందులు లేవని.. బాన్సువాడ ఏరియా ఆసుపత్రి లేదంటే నిజామాబాద్ కి వెళ్లాలని ఉచిత సలహాలు ఇచ్చారు వైద్యులు. దీంతో కుక్క కట్టు బాధితులకు పుండు మీద కారం చల్లినట్టు అయింది. అసలే కుక్క కాటుతో ఆసుపత్రికి వస్తే ఇక్కడ మందులు లేవని చెప్పడం, ఇతర ఆసుపత్రులకు వెళ్ళమని అనడం ఎంతవరకు సమంజసం అని కుక్క కాటు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. పేరు మోసిన పట్టణ కేంద్రంలో పేరుకే ప్రభుత్వ ఆసుపత్రి ఉంది కానీ ఆసుపత్రిలో మందులు లేకపోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. కుక్క కాటుకు రేబిస్ వంటి ప్రాణాంతక రోగాలు వస్తున్న సమయంలో ఆస్పత్రిలో మందులు లేకపోవడం దారుణం.. అని.. ఇది మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం అని మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఆసుపత్రిలో మందులు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేస్తున్నారు

### పట్టించుకోని మున్సిపల్ అధికారులు

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో కుక్కలు, కోతులు స్వైర విహారం చేస్తున్నప్పటికీ సంబంధిత మున్సిపల్ అధికారులు వాటిని నిరోధించడంలో ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తరచుగా కుక్క కాటు వల్ల ప్రమాదాల బారిన పడుతున్నప్పటికీ ప్రజలను.. పట్టించుకునే నాథుడు కరువయ్యారని ప్రజల ఆరోపిస్తున్నారు. ఇటీవల కాలంలో పట్టణంలోని ప్రతి వార్డులో కుక్కలు స్వైర విహారం చేస్తూ ఎక్కడో ఒకచోట.. ప్రజలను గాయపరిచాయి. అయినా వాటిని నియంత్రించాల్సిన మున్సిపల్ అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం వల్ల తరచూ ఈ కుక్క కట్టు ప్రమాదాలు సంభవిస్తున్నాయని ప్రజలు బహిరంగంగానే మాట్లాడుతున్నారు. అందులో భాగంగానే శనివారం సుమారు పదిమంది వరకు ప్రజలను పిచ్చికుక్క దాడిలో తీవ్ర గాయాలైనట్లు తెలిపారు. అయినా సంబంధిత అధికారులు కుక్కలను నియంత్రించడంలో, కోతులను తరలించడం లో అలసత్వం ప్రదర్శిస్తున్నారని విమర్శిస్తున్నారు.

### ఆసుపత్రిలో లేని మందులు..

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కనీసం కుక్కకటుకు పాముకాటుకు మందులు లేకపోవడం తీవ్ర చర్చనీయంశంగా మారింది. శనివారం కుక్క కాటుతో వచ్చిన బాధితులను మా దగ్గర మందులు లేవని బాన్సువాడకు కానీ నిజామాబాద్ కు కానీ వెళ్లాలని డాక్టర్లు చెప్పడం, ఆసుపత్రిలో మందులు లేకపోవడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మందులు లేకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ప్రజలు ప్రాణాలు పట్టవా..? అని ప్రశ్నిస్తున్నారు. పేరుకు వంద పడకల ఆసుపత్రి నిర్మిస్తున్నప్పటికీ కనీసం ఆసుపత్రిలో మందులు లేకపోవడం దారుణమని.. ఈ విషయమై ఉన్నతాధికారులు స్పందించాలని, ఆస్పత్రిలో వెంటనే అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేస్తున్నారు.






# పదేండ్లు కుటుంబం కోసమే పాలన చేపట్టి, ప్రజల సంక్షేమమే పట్టించుకోలేదు

## - కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే రేషన్ కార్డులు - ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం - మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే

సూర్య రెంజల్

రాష్ట్రాన్ని పదేండ్లు పాటు కుటుంబం కోసమే పాలన చేపట్టారని, రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. శని వారం రెంజల్ మండలంలోని సాటాపూర్ లో సామియ గార్డెన్ లో ఏర్పాటు చేసిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్ర మంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. మండలంలో 505 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేయ టం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ... గత ప్రభుత్వం పదేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 2.50 లక్షల రేషన్ కార్డులు మాత్రమే అందిం చిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వం లోని తమ ప్రభుత్వం ఏడాదిన్నర వ్యవధిలోనే 6 లక్షల పైచిలుకు కార్డు లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇంకనూ అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందిస్తామని అన్నారు.అయితే అర్హులైన వారికే కార్డులు ఇవ్వాలని అధికారులకు సూచించారు.సన్న బియ్యంతో కూడిన భోజనం అందించాలని సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక భారాన్ని భరిస్తూ అందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తోందని అన్నారు. పేదల అభ్యున్నతి కోసం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తోం దని,అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగం చేసుకోవాలని, సొంతింటి కలను సాకారం చేసుకోవాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు.పేద కుటుంబాల పిల్లలు చదువుకునే ప్రభుత్వ బడులలో నాణ్యమైన విద్యా బోధనతో పాటు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేం దుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను విడుదల చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా నీటి వసతి, బాలబాలికలకు వేర్వేరుగా టాయిలెట్స్ నిర్మాణానికి రూ. 22 కోట్ల నిధులు వెచ్చిస్తున్నా మని వివరించారు. రైతులకు కూడా ప్రభుత్వం ఇతోధికంగా మేలు చేకూరుస్తోందని అన్నారు.



రైతులు సంప్రదాయంగా వస్తున్న వరి సాగుకు బదులుగా అధిక లాభాలు అందించే ఆయిల్ పామ్ సాగు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అంకిత్,ఉర్దూ అకాడమిక్ చైర్మన్ తాహెర్ బిన్ హుందన్, జిల్లా గ్రంథాలయాల చైర్మన్ అంతిరెడ్డి



రాజిరెడ్డి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి, డి ఎల్ పి ఓ నాగరాజు, తహ సిల్దార్ మమత, ఎంపీడీవో కమలాకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్,బోధన్-రెంజల్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు కార్తీక్, కిరణ్, కిషన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు, మండల అధ్యక్షుడు ఎంఎల్ రాజు, సురేందర్ గౌడ్, కాంగ్రెస్ జిల్లా,మండల నాయకులు సిహెచ్ రాములు, సాయిబాబాగౌడ్, జావిద్, గయాసుద్దీన్,గంగా కృష్ణ, ఓడ్డెక్క మోహన్, హాజీ ఖాన్, నితిన్,నరసయ్య, గంగాధర్, అవేజ్ బేగ్,రవి,అనిల్,సాయగౌడ్, సాయిలు,పురుకాన్, శ్రీనివాస్, సిరాజ్, సాయిలు, గంగాధర్, రవీందర్,వివిధ శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు ఉన్నారు.

# కార్గిల్ యుద్ధ అమరవీరులకు నివాళులు అర్పించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



కార్గిల్ విజయ దివస్ సందర్భంగా లిఅర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ ఎల్లమ్మ గుట్ట చౌరస్తాలోని కార్గిల్ స్మారక స్తూపాన్ని సందర్శించి, కార్గిల్ యుద్ధంలో ప్రాణత్యాగం చేసిన వీర జవాన్లకు హృదయపూర్వక నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు: "దేశ భద్రత కోసం తమ ప్రాణాలను అర్పించిన అమర జవాన్లు మన దేశ గౌరవాన్ని అమరంగా నిలిపారని,వారి త్యాగాలను మనం ఎప్పటికీ మరచిపోలేమన్నారు.దేశ యువతలో దేశభక్తి, సమర్పణ భావన పెంచడానికి కార్గిల్ విజయ దివస్ ఒక స్ఫూర్తిదాయక ఘట్టంగా నిలుస్తుందన్నారు."భారత భూభాగం నుండి కాశ్మీర్ ను వేరు చేయాలని ఉద్దేశంతో ఉగ్రవాద దేశమైన పాకిస్తాన్ కార్గిల్ జిల్లా పర్వతాల ఆక్రమణను ఆపరేషన్ విజయ పేరుమీద భారత సైన్యం తిప్పికొట్టిన విజయానికి , మన సైనికులు చూపిన వీరత్వానికి గుర్తుగా మనం కార్గిల్ విజయ దివస్ ను జరుపుకుంటున్నాం అన్నారు.పార్టీలు, అధికారం వస్తుంటాయి పోతుంటాయి మాకు మా దేశ భద్రతే ముఖ్యం అని భావించి ఆనాడు అటల్ బిహారీ వాజ్ పెయి గారు తీసుకున్న నిర్ణయం పాకిస్తాన్ ఉగ్రవాద దేశానికి ఒక హెచ్చరికగా మారిందన్నారు.ఆనాడు జరిగిన భీకర యుద్ధంలో 527 మంది వీరుల ప్రాణత్యాగం వృధా పోలేదని వారి యొక్క తెగువను ఆదర్శంగా తీసుకోని మొన్న జరిగిన ఆపరేషన్ సింధూర్ పాకిస్తాన్ ఉగ్రదేశానికే కాకుండా భారత్ వైపు చూడాలన్నా శత్రు దేశాలంటీకి ఒక హెచ్చరికను జారీ చేసాం అని అన్నారు.2014 నుండి బిజెపి అధికారంలో వచ్చాక 370 ఆర్టికల్ రద్దు చేసి,బాంబు పేలుళ్లతో దద్దరిల్లే భూభాగాన్ని సుందర కాశ్మీరుగా తీర్చిదిద్ది పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి జరుగుతున్న క్రమంలో ఓర్వలేని పాకిస్తాన్ ఉగ్రవాదులు పహల్గాంలో అమాయక ప్రజల పైన దాడి చేసిందన్నారు.మోదీ సారధ్యంలో ఆపరేషన్ సింధూర్ పేరు మీద ఇద్దరే మహిళలతో పాకిస్థాన్ ఉగ్రదేశానికి చమటలు పట్టించి ఉగ్ర స్థావరాలను కూల్చివేసిన ఘనత మన భారత సైన్యం, మోదీ కి దక్కుతుందన్నారు.' 'ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు ఆనాడు కార్గిల్ యుద్ధంలో మన సైనికుల త్యాగాలు మరువలేదు. " ఆక్రమిత పాకిస్తాన్ %బూజ% ని భారత్ స్వాధీనం చేసుకోవడమే మన లక్ష్యం అన్నారు.ఈ సందర్భంగా దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మన రియల్ హీరోస్ అయినా భారత సైనికులను తలుచుకుంటూ వారికీ ఘనమైన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు, మండల అధ్యక్షులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో రక్తదాన శిబిరంను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్.

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో శనివారం రోజున ఉదయం 11 గంటలకు ఎస్సీ, ఎస్టీ, బీసీ ,మైనారిటీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో, ఇండి యన్ రెడ్ క్రాస్ సొసైటీ (IRCS) సహకారంతో రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించ బడింది. ఈ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ఆశీష్ సర్వ్గన్ ప్రారంభిం చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "గత సంవత్సరం కామారెడ్డి జిల్లా రక్తదాన రంగంలో రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు పొందింది. ఈ ఏడాది కూడా పేద మరియు అవసరమైన వారికి అత్యవసర సమయంలో రక్తాన్ని అందించేందుకు శాఖల మధ్య సమన్వ యంతో మరింత బలోపేతంగా ఈ కార్యక్రమాలు జరగాలి," అని తెలి పారు.రక్తదాన శిబిరాన్ని పురస్క రించుకుని, గవర్నర్ అవార్డు పొందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ , మైనారిటీ శాఖల అధికారులను సన్మానించి, మమెం టోలు అందజేశారు.కలెక్టర్ ఈ సంద ర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ ఎం. రాజన్న ని ప్రత్యేకంగా అభి నందించారు. ప్రతి నెల రెండు లేదా మూడు రక్తదాన శిబిరాలు నిర్వహిం చేందుకు చర్యలు తీసుకోవాలని, సూచించారు.ఈ కార్య క్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ విక్టర్, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్, ఎస్సీ కార్పొరేషన్ అధికారి దయానంద్, గ్రౌండ్ వాటర్ శాఖ సతీష్ యాదవ్,బీసీ వెల్ఫేర్ అధికారి షకీల్, చక్రధర్, డీఎస్సీ ఓ. వెంకటేష్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (IRCS) జిల్లా చైర్మన్ ఎం. రాజన్న,కార్యదర్శి బి. రఘు కుమార్, కరస్పాండెంట్ డాక్టర్ పీ వి నరసింహం,డిసిటి శ్రీలత పాల్గొన్నారు.